క్లుప్తంగా

చెరువు గట్టును తవ్వేశారు..



తవ్వేసిన గంగన్నబంద గట్టు

పూసపాటిరేగ: మండలంలోని పేరాపురంలో కొంతమంది అక్రమార్కులు చెరువు గట్టును తవ్వేసి గ్రావెల్‌ను తరలించుకుపోయారు. వివరాల్లోకి వెళితే.. పేరాపురం రెవెన్యూ పరిధి గొల్లపేట సమీపంలో సర్వే నంబర్ 133–1లో గంగన్నబంద చెరువు గట్టును ఓ టీడీపీ నాయకుడు ప్రోద్బలంతో కొంతమంది తవ్వేసి గ్రావెల్ తరలించారు. ఇప్పటికీ రాత్రి సమయాల్లో జేసీబీతో తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ విషయమై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి స్పందిస్తూ తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు



షిర్డీ సాయి ఆలయంలో పూజలు చేసి కేక్ కట్ చేస్తున్న భక్తులు

పూసపాటిరేగ: మండలంలోని నక్కానపేట షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిర్డీసాయి ట్రస్ట్ అధినేత బొడ్డు విజయరామయ్య సాయి ప్రవచనాలను భక్తులకు ఉపదేశించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని, అప్పుడే మనసు నిర్మలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పిళ్లా విజయకుమార్, పిళ్లా వినాయకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కీటకజనిత వ్యాధులపై అవగాహన



మాట్లాడుతున్న జోనల్ మలేరియా నివారణ అధికారి శాంతిప్రభ

పూసపాటిరేగ: కీటకజనిత వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా నివారణ అధికారి శాంతి ప్రభ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాలలో వైద్య సిబ్బంది కలియతిరిగి జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. అనంతరం ల్యాబ్‌లో రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి మణి, పీహెచ్‌సీ వైద్యాధికారులు రాజేష్‌వర్మ, ప్రమీలాదేవి, ఆర్‌వీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధన



భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి, తదితరులు

విజయనగరం టౌన్: మాస శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక గూడ్స్‌షెడ్ వద్ద కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి నెలా మాస శివరాత్రి పర్వదినం రోజున భక్తులకు భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు సోమశేఖర్ శర్మ, రమణమ్మ, మారమ్మ, శోభారాణి, భరణి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీలో పాల్గొన్న మిమ్స్ ఉద్యోగులు

నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మిమ్స్ గేటు నుంచి మొయిద జంక్షన్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు టీవీ రమణ, కిల్లంపల్లి రామారావు, ఎం. నారాయణరావు, వి. అప్పలనాయుడు, కె. కామునాయుడు, టి. రామకృష్ణ, ఎం. నాగభూషణం, కె. నాగేశ్వరరావు, జి. వరలక్ష్మి, వి. భవానీ, బి. బంగారునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే నగర అభివృద్ధి

- అభివృద్ధి పనుల వేగవంతంపై ప్రత్యేక దృష్టి
- మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని, ఆ దిశగా కృషి చేస్తున్నామని కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. మొత్తం 11 అంశాలతో కూడిన రెండు అజెండాలను రెండు అత్యవసర సమావేశాల్లో కౌన్సిల్ సభ్యులు చర్చించారు. సమావేశంలో ముందుగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ తిరుమలరావు సభకు పరిచయం చేసుకున్నారు. అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తామని అధికారులు వెల్లడించారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో మరింత మెరుగైన పాలన అందిస్తానని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గతంలో కంటే ప్రస్తుతం నగరం అనేక విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేసి మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలు, సలహాలతో నగరంలో అభివృద్ధి పనులు మరింత వేగంగా సాగుతున్నాయన్నారు. అంబటిసత్రం కొత్తపేట నీళ్ల ట్యాంక్ రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగిందని తెలిపారు. అంబేడ్కర్ భవనాన్ని 39 లక్షల 90 వేల రూపాయలతో నిర్మించడానికి సభ్యులందరూ ఆమోదించడం ఆనందంగా ఉందన్నారు. నగరాభివృద్ధిని ప్రజలందరికీ మరింత స్పష్టంగా తెలియజేసేందుకు డ్రోన్ షూటింగ్‌తో డాక్యుమెంటరీ రూపొందించనున్నట్లు చెప్పారు. ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ మాట్లాడుతూ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కోఆప్షన్ సభ్యుడు ఆశపు వేణు మాట్లాడుతూ, బాలాజీ జంక్షన్‌ను అంబేడ్కర్ జంక్షన్‌గా మార్చామని తెలిపారు. మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్పొరేటర్ రేగాన రూపాదేవి మాట్లాడుతూ.. అంబేడ్కర్ సామాజిక భవనాన్ని ఆధునిక హంగులతో నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయాయాదవ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్

అనాథ వయోవృద్ధులతో దైవదర్శన యాత్ర



సింహాచలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద వృద్ధులతో సిరిసహస్ర

విజయనగరం: వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్న చిన్న శ్రీను సోల్జర్స్ బృందం గురువారం మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగరంలోని వృద్ధాశ్రమాల్లో నివాసం ఉంటున్న వృద్ధులతో దైవదర్శన యాత్ర చేపట్టారు. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ సతీమణి మజ్జి పుష్పాంజలి వృద్ధులతో కలిసి సింహాచలం లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. వృద్ధులతో పాటు వారు కూడా బస్సులోనే ప్రయాణిస్తూ వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా తమ కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

హెల్మెట్ తప్పనిసరి

- డీఎస్పీ గోవిందరావు



మాట్లాడుతున్న డీఎస్పీ గోవిందరావు

నెల్లిమర్ల: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని డీఎస్పీ ఆర్. గోవిందరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ రామగణేష్, ఎంఈఓ ఈపు విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, రాంబాబు, హరిబాబు, ఆర్లె కృష్ణారావు, లెంక సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించండి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు

విజయనగరం రూరల్: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. నేడు నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకునేలా పాఠశాలల్లో అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. పరిశుభ్రంగా లేని చేతులతో ఆహారాన్ని భుజించడం వల్ల అనారోగ్యాలు సోకుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. శ్రావణి, పలు గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు



విజేతలతో నగర పంచాయతీ చైర్‌పర్సన్ సరోజిని, తదితరులు

నెల్లిమర్ల: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం స్థానిక ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో నగర పంచాయతీకి చెందిన పురుషుల జట్టు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం.. మహిళల జట్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పురుషుల జట్టు కూడా ద్వితీయ స్థానం సాధించింది. దీంతో విజేతలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణారావు, నగర పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నౌపాడ శ్రీనివాసరావు, బొమ్మన రామారావు, బి. సూర్యనారాయణ, పి. విజయ్‌భాస్కర్, బంగారు శంకరరావు, తదితరులు అభినందించారు.

లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ ప్రసన్న

నెల్లిమర్ల: మహిళల లైంగిక వేధింపుల చట్టం -2005పై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ప్రసన్న మాట్లాడుతూ, చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. రామారావు, ఈఓపీఆర్‌డీ కె. సింహాద్రి, ఎంఈఓలు యూఎస్ఎస్ మూర్తి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకర్లకు అభినందనలు



ర్యాంకర్లను అభినందిస్తున్న అకాడమీ డైరెక్టర్ రమేష్

విజయనగరం అర్బన్: సీఏ ఫౌండేషన్ అండ్ సీఎంఏ ఫౌండేషన్ జాతీయ స్థాయి పరీక్ష-2023లో పట్టణానికి చెందిన ఆర్ఎస్ అకాడమీ విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అంట్యాకుల రమేష్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ఏడుమంది ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ మేరకు ఎస్.కార్తిప్రియ, ఎ.లక్ష్మీ సాయిప్రసాద్, ఎ.ప్రవీత, జి.సాహితీకావేరి, జి.షణ్ముక్, కె.షాలిని, వై.సాయిముఖేష్‌లను గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

నేత్ర శస్త్ర చికిత్సలకు 36మంది ఎంపిక



వృద్ధుడికి కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్ట్ సత్యవతి

మెరకముడిదాం: వైఎస్సార్ కంటి వెలుగులో భాగంగా స్థానిక పీహెచ్‌సీలో సహాయస్ఫూర్తి ఫౌండేషన్, శంకర్ ఫౌండేషన్‌ల సౌజన్యంతో గురువారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 87 మందికి విశాఖపట్నానికి చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సిబ్బంది నేత్రపరీక్షలు చేసి 36 మందిని కంటి ఆపరేషన్‌లకు ఎంపిక చేశారు. వీరికి త్వరలో ఉచితంగా నేత్రశస్త్ర చికిత్సలు చేయిస్తామని శంకర్ ఫౌండేషన్ క్యాంప్ ఇన్‌చార్జి సీహెచ్.వెంకటరమణ తెలిపారు. శంకర్ ఫౌండేషన్ సిబ్బంది సాయికుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి అజిత్‌బాబు, సిబ్బంది రామారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీపీ చల్లా చలం నాయుడు

బొండపల్లి: గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఆయన కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రామ సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జగనన్న లేఅవుట్లలో ఇళ్ల లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్లను సచివాలయాల్లో చేయించాలని, గ్రామాల్లో కులగణన ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఆర్థిక సహాయం అందని రైతులను గ్రామాల వారీగా గుర్తించి వారికి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఏఓ మల్లికార్జునరావును ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గా ప్రసాద్, తహసీల్దార్ పి.హరి, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, ఐసీడీఎస్ పీఓ ఉమాభారతి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చడమే సీఎం లక్ష్యం



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్

- నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి
- 130 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

విజయనగరం: పేదల సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గురువారం ఉదయం కార్పొరేషన్ కార్యాలయంలో నగరానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మండలంలోని సారిక గ్రామంతో పాటు జమ్ము ప్రాంతంలో మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను అందజేశారు. 130 మందికి పట్టాలు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, మహిళల పేరుపైనే పట్టాలు అందిస్తూ నవరత్నాల అమలులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు. పట్టాల అందివ్వడమే కాకుండా ఇంటి నిర్మాణాలకు ఆర్థిక సాయం కూడా చేస్తున్నట్లు చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో దాదాపు 99 శాతం నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయాయాదవ్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో విధులు

- కార్పొరేషన్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు



మాట్లాడుతున్న కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు

విజయనగరం: నగర ప్రజలకు మెరుగైన పౌరసేవలందించే క్రమంలో సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కార్పొరేషన్ కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనుల నిర్వహణ, చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ట్రేడ్ లైసెన్స్‌లు శతశాతం నమోదయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే రెన్యువల్ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. క్లాప్ యూజర్ చార్జీల వసూలు వేగవంతం చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమీక్షిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశాలలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనే కీలకం..



రిసోర్స్‌పర్సన్ శ్రీనును సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయనగరం అర్బన్: ఆర్థికాభివృద్ధికి లావాదేవీలపై అవగాహనే కీలకమని, కళాశాల స్థాయి నుంచే దానిపై ఆసక్తిని పెంచుకోవాలని ఫైనాన్స్ లిట్రసీ రిసోర్స్‌పర్సన్ శ్రీను మాడెం అన్నారు. గురువారం స్థానిక సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 'ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్' అనే అంశంపై జరిగిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ, మన దగ్గర ఉన్న డబ్బును ఏ వ్యవహారంలో పెట్టుబడి పెడితే ప్రయోజనం ఉంటుందో వివరించారు. ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తే తక్కువ టైమ్‌లో కూడా లాభం ఎలా పొందాలో వివరించారు. అనంతరం రిసోర్స్‌పర్సన్ శ్రీనును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర ఎంవీ సాయిదేవమణి, కామర్స్ విభాగం అధ్యాపకులు కెప్టెన్ ఎం.సత్యవేణి, ఆర్. శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి



ఘోషాస్పత్రి వద్ద ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, ఘోషాస్పత్రి, సీహెచ్‌సీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు ప్రభుత్వం ఇచ్చి జీఓ ప్రకారం జీతాలు చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఘోషాస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు ఈఎస్‌ఐ కార్డులు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి పర్మినెంట్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బుగత అశోక్, బంగారునాయుడు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.